

# జనమాధ్యమాలు సామాజిక బాధ్యత

రచన జర్నలిజం కళాశాల

# జనమాధ్యమాలు సామాజిక బాధ్యత

సంకలనం, సంపాదకత్వం
**డాక్టర్ జి.గోపాల్‌రెడ్డి**
**టి.హరిహరశర్మ**
**డాక్టర్ గోవిందరాజు చక్రధర్**

**రచన జర్నలిజం కళాశాల**
కేశవ్ మెమోరియల్ ఎడ్యుకేషనల్ క్యాంపస్
నారాయణగూడ, హైదరాబాద్– 500 029
**2003**

**Janamaadhyamaalu- Saamaajika Bhaadhyata**
(Mass Media and Social responsibility)

Edited and Compiled by-
**Dr. G.Gopal Reddy**
**T.Harihara Sarma**
**Dr. G.Chakradhar**

© *Reserved*

First Published: July, 2003

*Title Design* : Vivid Design Ventures
&: 040-5558 8819

*Typesetting* : N.Raghu Ramaiah
&: 040-24160318

*Printed at* : Akruthi Offset Printers
&: 040-2766 4525

*For Copies:*

l **Rachana Journalism College**
KesavMemorial Educational Campus
Narayanaguda, Hyderabad - 500 029
&: 040-2326 1335

l **Visaalaandhra Book House**
and all other leading Book Shops

Price: **Rs. 75**

# సమాజం-సమాచారం

**త**నకందే సమాచారం ప్రాతిపదికగానే ఆధునిక సమాజాలు రూపుదిద్దు కుంటున్నాయి. అనునిత్యం దినపత్రికలు, రేడియో, టీవీలు, సినిమాలు ప్రజలపై ఎంతో ప్రభావాన్ని చూపుతున్నాయి. ఉదయం లేచిన దగ్గర నుంచి విశ్రమించేవరకూ ప్రజల ఆలోచనా సరళులను తీర్చిదిద్దుతున్నాయి.

జనమాధ్యమాల నిర్వహణకు భారీ పెట్టుబడుల అవసరం ఏర్పడ టంతో ఈ రంగంలోకి బడా పారిశ్రామిక వేత్తలు ప్రవేశించారు. అత్యంత శక్తిమంతమైన జనమాధ్యమాలను తమ వ్యాపార ప్రయోజనాపేక్షతో వీరు వీక్షిస్తున్నారు. వ్యాపార ప్రయోజనాల ముందు సమాజ విశాల హితం ఒక్కోసారి ఉపేక్షకు కూడా గురవుతోంది.

మారుతున్న జగతిలో జనమాధ్యమాలు నిర్వర్తించవలసిన సామాజిక బాధ్యతపై దృష్టి సారించటానికి రచన జర్నలిజం కళాశాల 2001 అక్టో బర్ 6, 7 తేదీల్లో రెండు రోజుల సదస్సు నిర్వహించింది. జర్నలిజం రంగంతో ప్రత్యక్ష, పరోక్ష సంబంధాలున్న ప్రముఖులు ఈ సదస్సుకు హాజరై తమ అభిప్రాయాలను పాలుపంచుకున్నారు. ఆ అభిప్రాయాల సమాహారమే ఈ పుస్తకం. వ్యాసాలను కొందరు సకాలంలో అందివ్వక పోవడంతో పుస్తక ప్రచురణలో జాప్యం జరిగింది. అయినా ఇప్పటికైనా పుస్తకాన్ని మీకు అందివ్వగలుగుతున్నందుకు ఆనందంగా ఉంది. ఈ పుస్తకంలోని వ్యాసరచయితల అభిప్రాయాలు వారి వ్యక్తిగతమైనవి. ఆ అభిప్రాయాలతో 'రచన' ఏకీభవిస్తున్నదని భావించనక్కరలేదు.

జనమాధ్యమాలను అవగతం చేసుకోవటానికి, సామాజిక బాధ్యతా పరంగా అవి నిర్వర్తిస్తున్న పాత్రను అర్థం చేసుకోవటానికి ఈ పుస్తకం ఉపకరిస్తుంది.

**డాక్టర్ జి.గోపాల్‌రెడ్డి**
గౌరవ కార్యదర్శి

**టి.హరిహరశర్మ**
అధ్యక్షులు

**డాక్టర్ గోవిందరాజు చక్రధర్**
ప్రిన్సిపల్

# రచన జర్నలిజం కళాశాల

(ఉస్మానియా యూనివర్సిటీకి అనుబంధం – రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందినది)

## కోర్సుల వివరాలు

రచన జర్నలిజం కళాశాల ఉస్మానియా యూనివర్సిటీకి అనుబంధంగా బి.సి.జె.కోర్సును, రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన పి.జి. డిప్లొమా ఇన్ కమ్యూనికేషన్, జర్నలిజం (పి.జి.డి.సి.జె.) రెగ్యులర్, కరస్పాండెన్స్ కోర్సులను నిర్వహిస్తోంది. టెన్త్ ఉత్తీర్ణులైన వారి కోసం సర్టిఫికెట్ కోర్సు కూడా అందుబాటులో ఉంది. ఈ కోర్సులన్నీ తెలుగు మీడియంలోనే కళాశాల నిర్వహిస్తోంది.

### బి.సి.జె.కోర్సు

1. ఉస్మానియా యూనివర్సిటీ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించాలి. బి.సి.జె.డిగ్రీ పొంది ఎం.సి.జె. కూడా చేయవచ్చు.
2. సాయంత్రం వేళల్లో క్లాసులు.
3. కళాశాల లెక్చరర్స్‌తో పాటు ఆయా రంగాల నిపుణులచే గెస్ట్ లెక్చర్స్.
4. ఎస్.సి., ఎస్.టి., బి.సి. విద్యార్థులు ప్రభుత్వ స్కాలర్‌షిప్‌కు అర్హులు. బస్‌పాస్ సౌకర్యం.

### జర్నలిజంలో పి.జి.డిప్లొమా (రెగ్యులర్)

1. ఏడాది వ్యవధిలో డిప్లొమా పూర్తి చేసి ప్రభుత్వ డి.పి.ఆర్.ఓ.; ఎ.పి.ఆర్.ఓ. పోస్టులకు అర్హత పొందవచ్చు.
2. కనీస విద్యార్హత డిగ్రీ.
3. సాయంత్రం వేళల్లో క్లాసులు, ఉద్యోగస్తులకూ అనువైనది. బస్‌పాస్ సౌకర్యం.
4. కళాశాల లెక్చరర్స్‌తో పాటు ఆయా రంగాల నిపుణులచే గెస్ట్ లెక్చర్స్.

### జర్నలిజంలో పి.జి.డిప్లొమా (కరస్పాండెన్స్)

1. తెలుగులో ప్రవేశం ఉండి దేశంలోని ఏ ప్రాంతంలో నివసిస్తున్న వారైనా కరస్పాండెన్స్ ద్వారా ఈ ఏడాది కోర్సు పూర్తిచేయవచ్చు.
2. రెగ్యులర్ కోర్సు మాదిరే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డి.పి.ఆర్.ఓ.; ఎ.పి.ఆర్.ఓ పోస్టులకు అర్హులు.
3. కనీస విద్యార్హత డిగ్రీ.
4. పోస్ట్ ద్వారా పాఠాలు ఇంటికి అందుతాయి.
5. కోర్సు చివర వారం రోజులు కళాశాలలో జరిగే కాంటాక్ట్ క్లాసులకు విధిగా హాజరుకావాలి.
6. వార్షిక పరీక్షలు హైదరాబాద్, విజయవాడలలో జరుగుతాయి.

### సర్టిఫికెట్ కోర్సు (కరస్పాండెన్స్)

1. టెన్త్, ఉత్తీర్ణులైతే చాలు.
2. మీ ఊళ్ళోనే విలేకరిగా రాణించే పరిజ్ఞానం ఆరు నెలల్లో పొందవచ్చు.
3. పోస్ట్‌ద్వారా పాఠాలు ఇంటికి అందుతాయి.
4. హైదరాబాద్ లేదా విజయవాడలో పరీక్షలకు హాజరు కావాలి.

పి.జి.డిప్లొమా రెగ్యులర్, కరస్పాండెన్స్ కోర్సులకు ఆగస్టులోనూ, సర్టిఫికెట్ కోర్సుకు ఆగస్టు, ఫిబ్రవరిలోనూ అడ్మిషన్లు ఉంటాయి. Rachana Journalism College, Hyderabad పేర 50 రూపాయల డి.డి.ని ఈ దిగువ చిరునామాకు పంపి, ప్రాస్పెక్టస్, దరఖాస్తు పత్రం పొందవచ్చు.

**రచన జర్నలిజం కళాశాల**

కేశవ్ మెమోరియల్ ఎడ్యుకేషనల్ క్యాంపస్, నారాయణగూడ,
హైదరాబాద్ – 500 029. ఫోన్: 2326 1335. (2 pm to 9 pm)




## ఇలా చదవండి


**జన మాధ్యమాలు - సామాజిక బాధ్యత** ........ 7
– ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వరరావు

**మార్పులపై మనసు పెట్టరేం?** ........ 20
– వి.హనుమంతరావు

**వ్యక్తిగత చొరవతోనే సామాజిక న్యాయం** ........ 29
– ఎం.రాజేంద్ర

**పత్రికలు- రాజకీయ ఒత్తిళ్లు** ........ 35
– కొండుభట్ల రామచంద్రమూర్తి

**పత్రికా రచయితల కర్తవ్య నిర్వహణ - ప్రతిబంధకాలు** ........ 41
– వి.వాసుదేవదీక్షితులు

**బాధ్యత విస్మరిస్తే సమాజ హితానికి కీడు** ........ 53
– టి.హరిహరశర్మ

**జాతీయ ప్రాధాన్యతాంశాలు: మీడియా** ........ 56
– ప్రొఫెసర్ యస్.వి.శేషగిరిరావు

**ప్రజాస్వామ్యంలో ప్రజామాధ్యమాల బాధ్యత** ........ 59
– ఆర్.సి.రెడ్డి

**ప్రజా ఉద్యమాలు - జన మాధ్యమాలు** ........ 63
– బి.వి.రాఘవులు

**పత్రికా రంగంలో విదేశీపెట్టుబడులు** ........ 67
– డాక్టర్ కె.నాగేశ్వర్

**అన్నదాతకు అండగా నిలవరేం?** ........ 80
– పెద్దిరెడ్డి చంగల్‌రెడ్డి

***వ్యాపారమవుతున్న విద్య పట్టించుకోని పత్రికలు*** ........ 85
– *డాక్టర్ జి.గోపాల్ రెడ్డి*

**ఆరోగ్యంతో ఆటలాడుతున్న మీడియా** ........ 102
– డా|| పి.వి.ఆర్.భాస్కరరావు

**వ్యాపార ప్రకటనలు - స్త్రీలు** ........ 109
– శ్రీమతి పద్మజ షా

**బాధల బాల్యంపై ఫోకస్** ........ 114
– డాక్టర్ మాడభూషి శ్రీధర్

**సాంస్కృతిక భూమిక - రేడియో** ........ 133
– డాక్టర్ పి.ఎస్.గోపాలకృష్ణ

**ఇవండీ! మన టీవీ సీరియళ్ళు** ........ 141
– డాక్టర్ ఎ.సాయిప్రసాద్

**సినిమాల సెన్సారు-మంచీ, చెడు** ........ 150
– డాక్టర్ గోవిందరాజు చక్రధర్

**కార్పొరేట్ సంస్థల సామాజిక బాధ్యత** ........ 160
– డాక్టర్ సి.వి.నరసింహారెడ్డి

# రచన జర్నలిజం కళాశాల ప్రచురణలు


రూ.

దిద్దుబాటు .............................................. 75
–శ్రీ జి.యస్.వరదాచారి

నాటి పత్రికల మేటి విలువలు ......................... 50
–శ్రీపొత్తూరి వెంకటేశ్వరరావు

అప్పుడు – ఇప్పుడు ....................................... 70
– శ్రీ జి.కృష్ణ

తెలుగు పత్రికారంగం, నిన్న–నేడు–రేపు............... 75
– వ్యాస సంకలనం

రిపోర్టర్ల కోసం ............................................ 15

తెలుగు జర్నలిజం అవతరణ – వికాసం........... 75
–డాక్టర్ వి.లక్ష్మణరెడ్డి

జనమాధ్యమాలు–సామాజిక బాధ్యత ................... 75
– వ్యాస సంకలనం




# జన మాధ్యమాలు - సామాజిక బాధ్యత

– ప్రొఫెసర్ పి.ఎల్. విశ్వేశ్వరరావు

సమాచార వితరణ ద్వారా జన మాధ్యమాలు శక్తి సంపన్నాలు. ఈ దృష్ట్యానే జన మాధ్యమాల సామాజిక బాధ్యతను అవలోకించాలి. సమాచారం కోసం ఇటు ప్రజలు అటు ప్రభుత్వం జనమాధ్యమాలపై ఆధారపడతాయి. ప్రజాభిప్రాయాన్ని మలచడం అనే శక్తిని జనమాధ్యమాలు వినియోగించుకోవడంలో వర్ధమాన సమాజాలు వెనక బడి ఉన్నాయి. భారత దేశంలో స్వాతంత్ర్యం తర్వాత పారిశ్రామిక వేత్తలు, బడా వ్యాపారులు వార్తా పత్రికలను, మ్యాగజీన్లను తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు. సమాచారాన్ని నియంత్రించే శక్తి మీడియాకు ఉండటమే ఇందుకు ప్రధాన కారణం. ఆలస్యంగా అయినా మన దేశంలో ప్రజాభిప్రాయ ప్రకటన అనేది కార్పొరేటీకరణ అయింది. వార్తాపత్రికలపై అదుపు కలిగి ఉండటం ద్వారా ఒనగూరే ప్రయోజనా లేమిటో గుర్తించిన కార్పొరేట్ యాజమాన్యాలు దేశీయ టెలివిజన్ చానళ్లు, కేబుల్, ఎఫ్.ఎమ్. రేడియో నిర్వహణల్లోకి కూడా అడుగిడాయి. మీడియాకు దఖలు పడిన సమాచార అదుపు తన స్వరూప స్వభావాలను మార్చుకుంది. అధికార ఏజంట్ల నుంచి అధికార కేంద్రాల చేతుల్లోకి ఇది మారింది.

అన్ని ప్రభుత్వ కార్యకలాపాలను ప్రైవేటీకరించే ప్రయత్నం ప్రపంచవ్యాప్తంగా విజయవంతంగా సాగుతోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అనేది మార్కెట్ దృష్టిలో ప్రధాన అధికార కేంద్రంగా మారింది. ప్రస్తుతం మార్కెట్‌లో ప్రభుత్వానికి ప్రత్యర్థి ఏర్పడింది. ఈ దృష్ట్యానే జనమాధ్యమాల సామాజిక బాధ్యత అంశం ప్రాముఖ్యత సంతరించుకుంది. మీడియా ప్రజలకు అందుబాటులో ఉండటంవంటి స్వల్ప విష యాలకు చర్చను పరిమితం చేయటం మొత్తం చర్చను పక్కదారి పట్టించటమే అవు తుంది. మార్కెట్, మీడియా అనేవి రెండూ వేర్వేరు అస్థిత్వాలు కలిగినవి కావు. సామాజిక అదుపుకోసం మీడియా, ప్రభుత్వం రెండూ పోటీ పడుతున్నాయి.

రాజకీయ అధికారాన్ని చలాయించే ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీ. ఆ ప్రజలు తమ అభీష్టం మేరకు ఓటు చేసి ఏదో ఒక పార్టీకి అధికారం కట్టబెడతారు. ప్రజలు తక్షణ మార్పును కోరుకుంటే, అవిశ్వాస తీర్మాన ఓటు ద్వారా దానిని సాధించవచ్చు. పార్లమెంట్‌లో సమర్పించే బడ్జెట్ అనేది ప్రభుత్వ వ్యయపత్రం. పార్లమెంట్ విధానాన్ని క్రమంగా నీరుగార్చే ప్రయత్నాలు సాగుతున్నాయి. అసలు విషయం ఏమిటంటే ప్రభుత్వాలు జవాబుదారీగా ఉండాలి. అలా జవాబుదారీ తనంతో నడుచుకునేలా చూసే మార్గాలు ప్రజల చేతుల్లో ఉన్నాయి.

పైకి కన్పించకపోయినా మీడియా కూడా అధికార కేంద్రాలుగా వర్ధిల్లుతోంది. అయితే జవాబుదారీ విషయంలో ప్రభుత్వానికి మీడియాకు పోలిక లేదు. ప్రభుత్వాన్ని

ప్రజలు ఎన్నుకుంటారు. మీడియా సంస్థను ఒక సంపన్నుడో, సంస్థో ప్రారంభిస్తుంది. మీడియా విధానాలు అనేవి ఒక వ్యక్తి లేదా సంస్థ విధానాలుగా ఉంటాయి. జాతీయ స్థాయి చర్చ ఫలితంగా మీడియా విధానాలు రూపొందవు. పార్లమెంటు ద్వారా ప్రభుత్వ విధానాలను మార్చుకోవటానికి అవకాశం ఉంది. మీడియా విధానాలను అలా మార్చటం సాధ్యం కాదు.

మీడియా సామాజిక బాధ్యతా దృక్పథం గురించి జవహర్‌లాల్ నెహ్రూ స్పష్టంగా పేర్కొన్నారు. సంపూర్ణ స్వేచ్ఛ అంటూ ఏదీ ఉండదు. స్వేచ్ఛను అనుసరించే బాధ్యత కూడా ఉంటుంది. స్వేచ్ఛ అనేది దేశ స్వేచ్ఛ, వ్యక్తి స్వేచ్ఛ లేక పత్రికా స్వేచ్ఛ అనే దానితో ముడిపడి ఉంటుంది. ప్రజల కోసం పత్రికలు సమాచారాన్ని అందిస్తాయి. తదనంతర పరిణామాలకు వాటి బాధ్యత ఏమీ ఉండదు అనడం సహేతుకం కాదు. ఇతరులు లేదా సంస్థల హక్కులను ఉల్లంఘించకుండా ప్రతి పౌరుడు లేదా సంస్థ తన హక్కులను వినియోగించుకోవాలి. ఉదాహరణకు భావ వ్యక్తీకరణకు హక్కు ఉందని చెప్పి ఇతరులను దూషించడానికి హక్కుగా దానిని పరిగణించ జాలం.

ప్రతి దేశమూ పత్రికా స్వేచ్ఛకు రాజ్యాంగ గుర్తింపును ఇచ్చింది. సమాచారాన్ని సేకరించి పరివ్యాప్తి చేయటానికి ఇందువల్ల వీలు కలుగుతోంది. ఈ సమాచారం ఇటు సమాజానికి అటు ప్రభుత్వానికి ఉపకరిస్తుందన్న ఉద్దేశంతోనే పత్రికా స్వేచ్ఛకు వీలు కల్పించారు. స్వేచ్ఛతో పాటే బాధ్యతలూ ఏర్పడ్డాయి. రాజ్యాంగంలోని 19వ అధికరణం రెండో క్లాజులో మీడియా నిగ్రహాన్ని పాటించాలని, బాధ్యతతో ఉండాలని విస్పష్టంగా పేర్కొన్నారు.

## మార్పుకు ఊతంగా

జనమాధ్యమాలు సమాజంలో మార్పుకు ఊతంగా నిలుస్తాయి. మీడియా అందించే విషయాలకు మార్పును తేగల మహత్తర శక్తి ఉంది. సమాజానికి దిశా నిర్దేశం చేయగల సామర్థ్యం మీడియాకు ఉంది. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా పనిచేస్తాయి. నిరంతర సమాచార ప్రవాహం వలన దేశం ముందున్న సమస్యలపై ఆలోచించటానికి, చర్చల్లో పాల్గొనడానికి ప్రజలకు వీలుకలుగుతుంది. సమాచార వితరణలో మీడియా పాత్ర గురించి ఎటువంటి ఫిర్యాదూ లేదు. భారత ఉపఖండ ప్రజలు దాస్య శృంఖలాల నుంచి తమను తాము విముక్తం చేసుకోవటానికి ఊతమిచ్చింది ఈ సమాచారమే. స్వాతంత్ర్య ఉద్యమ రథసారథులంతా ఏదో ఒక పత్రికకు సంపాదకుడో, యాజమానో కావటం విశేషం. మహాత్మాగాంధీ, బాలగంగాధర తిలక్, గోపాలకృష్ణ గోఖలే, అనిబిసెంట్, సి.ఆర్.దాస్, టంగుటూరి ప్రకాశం, లాలా లజపతిరాయ్‌లు వార్తా పత్రికల సంపాదకులు కాగా జవహర్‌లాల్ నెహ్రూ నేషనల్ హెరాల్డ్ ప్రచురణ కర్త. స్వాతంత్ర్యానికి పూర్వం పత్రికలు, స్వాతంత్ర్య పోరాటానికి పూర్తిగా అంకితమై పనిచేశాయి.



అయితే స్వాతంత్ర్య కాంక్ష వేళ్లూనుకోకముందే, రాజా రామమోహనరాయ్ వంటి సంఘ సంస్కర్తలు సతి, బాల్యవివాహాలు మొదలైన దురాచారాలపై పోరాటానికి, ఇంగ్లీషు విద్య వ్యాప్తి కోసం పత్రికలను ఉపయోగించారు.

## చరిత్ర పుటల్లో

భారతీయ పత్రికలకంటే అమెరికా పత్రికలు వందేళ్ల ముందు నుంచి ఉన్నాయి. అమెరికా తొలి వార్తా పత్రిక పబ్లిక్ అక్కరెన్సెస్ (1690) మొదటి సంచికలోనే సామాజిక బాధ్యతపై చర్చను లేవనెత్తింది. ఫ్రెంచి రాజుకు తన కోడలితో ఉన్న సంబంధంపై ఈ పత్రిక ఒక కథనాన్ని ప్రచురించింది. రెండు వందల ఏళ్ల తర్వాత జోసెఫ్ పులిట్జర్, రడోల్ఫ్ హ్రెస్టల మధ్య సాగిన సర్క్యులేషన్ సమరం ఈనాటికీ అమెరికన్ పత్రికల చరిత్రలో ముఖ్య అధ్యాయం. చంద్రుడిపై కొత్త ప్రాణులను కనుగొన్నట్లుగా ది న్యూయార్క్ సన్ (1835) ఒక అసత్య కథనాన్ని ప్రచురించింది. రూజ్‌వెల్ట్ న్యూడీల్ చట్టాన్ని అమెరికా పత్రికలు వ్యతిరేకించటం సామాజిక బాధ్యతా చర్చలో మలుపుగా చెప్పుకోవచ్చు. తమ లాభాలు లేదా అధికారాలను తగ్గించే ప్రయత్నాలను అమెరికా పత్రికలు ప్రతిఘటిస్తూ వచ్చాయి.

అమెరికా పత్రికల పనితీరుపై స్థాయీపత్రం రూపొందించవలసిందని టైమ్ మ్యాగజిన్ ప్రచురణ కర్త హెన్రీ లూస్ 1944లో చికాగో విశ్వవిద్యాలయం అధినేత రాబర్ట్ హచిన్స్‌ను కోరారు. హచిన్స్ కమిషన్‌గా వ్యవహరించబడిన ఈ బృందంలో హెరాల్డ్ లాస్వెల్ సహా జర్నలిజం అధ్యాపకులు, సామాజిక వేత్తలు, మానసికవేత్తలు ఉన్నారు. ఈ కమిషన్‌లో పాత్రికేయులకు అసలు స్థానం కల్పించలేదు, 'స్వేచ్ఛాపూరిత, బాధ్యతాయుత పత్రికలు' పేరిట 1946లో ఈ నివేదికను ప్రచురించారు. జర్నలిజంలో నైతిక అంశాలను ఈ నివేదిక పేర్కొంది. తదనంతరం రూపుదిద్దుకున్న నాలుగు పత్రికా సిద్ధాంతాలకు ఈ నివేదిక భూమిక అయింది. ఈ నివేదికను అమెరికా పత్రికలు గట్టిగా వ్యతిరేకించాయి.

భారతదేశంలో జస్టిస్ రాజ్యాధ్యక్ష సారథ్యంలోని తొలి ప్రెస్ కమీషన్ (1953) భారతీయ పత్రికల్లో అవాస్తవ రాతల గురించి పేర్కొంది. వ్యక్తిగత నిందారోపణలు, అశ్లీలం, అసభ్యరాతల గురించి ప్రస్తావించింది. అయితే బాగా పేరొందిన పత్రికలు మాత్రం ఈ రకమైన రాతలకు దూరంగా ఉన్నాయని స్పష్టం చేసింది, దేశ అభివృద్ధి ప్రక్రియకు పత్రికలు ఊతంగా నిలవాలని రెండో ప్రెస్ కమిషన్ (1978) సిఫారసు చేసింది. అభివృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాల వారికి చేరేట్లు పత్రికలు తమవంతు పాత్ర పోషించాలని రెండో ప్రెస్ కమిషన్ కోరింది. దేశ అంతర్గత సుస్థిరతకు, దేశ సార్వభౌమత్వానికి పత్రికలు తోడ్పడాలని సూచించింది.

## ప్రస్తుత స్థితి

ఇప్పటివరకూ తమ పనితీరు, సామాజిక బాధ్యతలపై నిశిత పరిశీలన లేదా చర్చకు పత్రికలు సుముఖత చూపలేదు. సామాజిక ఎజెండా విషయమై చేసిన ప్రతి సూచననూ పత్రికా స్వేచ్ఛపై దాడిగా పేర్కొంటూ తోసిపుచ్చుతూ వస్తున్నారు. అయితే మీడియా పరిశోధకులు మాత్రం తమ ప్రయత్నాలను వీడకుండా కొనసాగిస్తూ వస్తున్నారు. స్వీయ నియంత్రణ వాదనను మీడియా పరిశోధకులు గట్టిగా వ్యతిరేకిస్తున్నారు. పత్రికల హక్కుల స్థానే సమాజ హక్కులకు పట్టం గట్టాలని వీరు వాంఛిస్తున్నారు. ప్రజలను కేంద్రం చేసుకున్న సిద్ధాంతం ఊపందుకుంటోంది.

మీడియా సామాజిక బాధ్యతకు సంబంధించి అత్యంత కీలకమైన సానుకూల అంశం తగినంత ప్రాధాన్యతను సంతరించుకోలేదు. స్వచ్ఛందంగా చేపట్టినవి మినహా మీడియాకు ఇతరత్రా బాధ్యతలు ఏమీ లేవన్న వాదనా వినిపిస్తోంది. తెలియ చెప్పడం, విజ్ఞాన, వినోదాలను అందచేయడం వంటి మౌలిక విధులు కూడా మీడియా సంతృప్తికరంగా నిర్వహించడం లేదు. ప్రెస్ కౌన్సిల్ నివేదికలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి.

పత్రికల్లో నైతిక, వృత్తిపరమైన ప్రమాణాలు తగ్గుతున్నాయని, ఎడిటింగ్ సక్రమంగా లేదని, పరిశోధనాత్మక కథనాలు సైతం సమగ్రంగా ఉండటం లేదని ఖలీజ్ టైమ్స్ సంపాదకుడు నిహాల్‌సింగ్ అభిప్రాయపడ్డారు. పక్షపాత దృష్టితో కూడిన రిపోర్టింగ్ పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. న్యూస్ మ్యాగజిన్లను ఈ విషయంలో ప్రధానంగా తప్పుపట్టాల్సి వస్తోంది. వార్తా పత్రికలు అందచేస్తున్న వాస్తవాలను నిర్ధారించుకోవటానికి పాఠకులకు ఇతరత్రా మార్గాలు అందుబాటులో లేవు. వాస్తవాలను ఏమైనా తొక్కి పెట్టారా అన్న విషయం కూడా పాఠకులు నిర్ధారించుకోలేని పరిస్థితి.

ఉదాహరణకు ఖైర్నార్‌కు సంబంధించిన కవరేజి విమర్శలకు లోనయింది. టి.ఎన్.శేషన్, అంతకు ముందు హర్షద్ మెహతాల విషయం చెప్పనక్కరలేదు. ఫూలన్‌దేవి గురించి పుస్తకం వెలువరించటంతోపాటు సినిమాలను కూడా నిర్మించారు. కాశిమ్ రజ్వి, ఆ తర్వాత బింద్రన్‌వాలేలను హీరోలుగా మీడియా చిత్రించిన విషయాన్ని ప్రజలు మరచిపోలేదు.

శరద్ పవార్‌కు వ్యతిరేకంగా ఖైర్నార్ నడిపిన ఉద్యమానికి సంబంధించిన కవరేజిపై తవ్లీన్ సింగ్ ఇలా పేర్కొన్నారు." మనకు ఇష్టమైనది మనం రాసుకోవచ్చు. ఎవరి పేర్లనయినా రచ్చకీడ్చవచ్చు. ఎవరైనా పరువు నష్టం దావా వేస్తే అది తేలటానికి ఇరవై ఏళ్లు పడుతుంది. నష్టపరిహార మొత్తం కూడా పెద్ద ఎక్కువేమీ కాదు."

సండేకు చెందిన వి.గంగాధర్ ఇదే విషయమై ఇలా పేర్కొన్నారు. "ఏరకమైన ఆధారాలు లేకుండా మన వార్తాపత్రికలు ఇలాంటి కథనాలను ప్రముఖంగా ప్రచురించటం ఆందోళన కల్గిస్తోంది. అల్లర్లను ప్రేరేపించటంలో పవార్‌కు హస్తం వుందని ఖైర్నార్‌కో మరొకరికో తెలిసిన పక్షంలో సాక్ష్యాధారాలను ఎందుకు చూపరు? పవార్‌పై చేస్తున్న ఆరోపణల విషయంలో ఖైర్నార్ నుంచి రుజువులు కోరాల్సిన బాధ్యతా మీడియాకు ఉంది కదా!"

జగ్‌మోహన్, ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌పై కేసును నెగ్గితే ఆ పత్రిక రిపోర్టర్ జావేద్ లాయక్ క్షమాపణ చెప్పటానికి నిరాకరించాడు. మీడియాపై తీవ్ర ఆరోపణలు సైతం, కేవలం రిపోర్టింగ్ పేరిట కోర్టులు కొట్టివేస్తున్నాయి. కొన్నేళ్ళ క్రితం వాల్‌స్ట్రీట్ జర్నల్, అక్రమ వాణిజ్య కార్యకలాపాలు సాగిస్తున్న వ్యాపారుల పేర్లతో ఒక కథనాన్ని ప్రచురించింది. అందులో పొరబాటున ఒక వ్యాపారి పేరు కూడా చోటు చేసుకుంది. ఆ మరుసటి రోజే ఈ పత్రిక విచారం వ్యక్తం చేస్తూ నోట్ ప్రచురించింది. అయినా కోర్టు వాల్‌స్ట్రీట్ జర్నల్‌ను 15 లక్షల డాలర్ల నష్టపరిహారం చెల్లించాలని ఆదేశించింది. పాశ్చాత్య దేశాల్లో న్యాయమూర్తులు వార్తాపత్రికల పేరు ప్రఖ్యాతులు, శక్తి సంపన్నతల ప్రభావానికి లోను కాకుండా తీర్పులు చెప్తున్నారు. పత్రికలు, సామాజిక బాధ్యతతో మెలగటానికి పరోక్షంగా ఇది దోహదపడుతోంది.

## పత్రికల పాత్ర

జర్నలిజం అంటే ప్రతికూల పాత్ర పోషించాలన్న పాత భావనల ఫలితంగా పక్షపాత రిపోర్టింగ్ చోటు చేసుకుంటోంది. ఈ కారణంగానే ప్రతి కుర్ర రిపోర్టర్ అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నాడు. మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు కోటి రూపాయల ముడుపులు తీసుకున్నారన్న ఆరోపణలపై మీ అభిప్రాయం ఏమిటని డచ్ ప్రధానిని ప్రశ్నించడం జరుగుతోంది. ప్రభుత్వాలు ఏదీ సక్రమంగా చేయవు అన్న జర్నలిస్టుల భావన సరికాదు. పత్రికలు ఎప్పుడూ పొరబడవు అనుకోవడం కూడా సరికాదు. వాస్తవాలను రిపోర్ట్ చేసేటప్పుడు అరమరికలు లేకుండా ఉండటం అనేది జర్నలిజం మౌలిక సూత్రం.

లాభాపేక్షతో నడిచే పత్రికలు సామాజిక బాధ్యత నుంచి ఎందుకు దూరంగా వైదొలగుతున్నాయి అనటానికి ఒక కారణం ఉంది. గతంలో పత్రికకు సంపాదకుడు సారథ్యం వహించేవాడు. ఇప్పుడు అ సంపాదకుడి పాత్ర కుంచించుకుపోతోంది. ఇది మేనేజర్ల కాలం. ఈ మేనేజర్లే ఏయే వార్తలు ఎంత నిడివిలో ప్రచురించాలో నిర్ణయిస్తున్నారు. భారత్‌లో చాలా వార్తాపత్రికలకు మేధావులైన ఎడిటర్ కంటే మేనేజర్లయిన ఎడిటర్లే ఉన్నారని వాషింగ్టన్‌లో ఫ్రీడం ఫోరమ్ నిర్వహించిన రౌండ్‌టేబుల్ అభిప్రాయపడింది.

పాఠకుల విషయంలో మీడియా బాధ్యతపై ఎవరూ అంతగా దృష్టిసారించడం లేదు. ప్రతిరోజూ మీడియాలో వారి ప్రమేయం, అనుమతి లేకుండా వందలాది

సామాన్యులు చోటు చేసుకుంటున్నారు. వారిలో చాలా మందికి ప్రెస్ కౌన్సిల్ ఉన్న విషయంగాని, లా ఆఫ్ టార్ట్స్ గురించి గానీ తెలియదు. పాఠకులు లేకుండా వార్తా పత్రికే లేదు. వినియోగదారుల మాదిరే పాఠకులకూ హక్కులున్నాయి.

కానీ వార్తా పత్రికల్లో పాఠకుల స్థాయి, ప్రాతినిధ్యం నామమాత్రంగా ఉంది. వార్తా పత్రికలలో రెండు నుంచి మూడు శాతం స్థలాన్ని ఉత్తరాల శీర్షికకు కేటాయిస్తున్నారు. ఈ పాఠకుల ఉత్తరాలను స్వీకరించేదీ తిరస్కరించేది ఆ పత్రికలోని జూనియర్ సబ్ ఎడిటర్. వార్తా పత్రికలలో ప్రచురితమవుతున్న విషయాలపై వ్యాఖ్యానించాలని పాఠకులు కోరుకుంటారు. అలాగే తమ గురించి ప్రచురించిన సమాచారంపై సమాధానం చెప్పాలని కూడా కోరుకుంటారు. సమాధానం ఇచ్చే హక్కు మన దేశంలో చట్టబద్ధ హక్కుకాదు.

మొత్తం మీద పత్రికలు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నాయని, ఈ సమస్య పరిష్కారానికి ఇతర వేదికలు కూడా ఉన్నందున సమాధానం ఇచ్చే హక్కు బిల్లుతో పనిలేదని ఈ అంశంపై ఢిల్లీలో ఏర్పాటు చేసిన సదస్సులో ప్రముఖ జర్నలిస్టులు అభిప్రాయపడ్డారు. పాఠకుల ఉత్తరాలు, వివరణలు, ఖండనలకు అవకాశం వున్నందున ఈ బిల్లు అవసరం లేదని పేర్కొన్నారు.

కీలకమైన భాగాలను తొలగించకుండా బాధిత వ్యక్తుల ఖండనలను వార్తా పత్రికలు ప్రచురించాలని ప్రెస్ కౌన్సిల్ రూలింగ్ ఇచ్చింది. అవసరమైతే ఆ ఖండనకు ఎడిటర్ తన వ్యాఖ్యను కలపవచ్చు. సరైన విచారణ లేకుండా ఎవరినీ శిక్షించరాదన్న సూత్రం ఆధారంగా సమాధాన హక్కు రూపొందింది. సాధారణంగా ప్రజలు పత్రికల రాతల ఆధారంగానే ఆయా వ్యక్తులపై అభిప్రాయాలను ఏర్పరచుకుంటారు. భారతీయ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య అధ్యక్షుడు కె.విక్రమ్‌రావు ఖండనను ప్రచురించటానికి ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఒకసారి నిరాకరించింది. జ్ఞాని జైల్‌సింగ్ రాష్ట్రపతిగా ఉన్నప్పుడు ఆయన సెక్రటేరియట్ పంపిన నిరసన లేఖను సండే అబ్జర్వర్ లోపలి పేజిల్లో నామమాత్రంగా ప్రచురించారు. ఆ వ్యాసం హాస్య ధోరణిలో రాశారని ఎడిటర్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఇక సాధారణ పాఠకుడి ఖండనలకు ఏపాటి విలువ ఇస్తారో ప్రత్యేకించి చెప్పనక్కరలేదు.

వార్తా పత్రికలో వార్తలు, అభిప్రాయాలు (సంపాదకీయాలు, వ్యాఖ్యలు), వాణిజ్య ప్రకటనలు ఉంటాయి. వాణిజ్య ప్రకటనలు కూడా పాఠకులకు సమాచారం అందిస్తాయనడంలో సందేహం లేదు. సంపాదకీయ పేజిని పాఠకుల్లో 2 శాతానికి మించి చదవరు అంటే వార్తా పత్రికల్లో వార్తలదే ప్రధాన స్థానం. అక్షరాస్యులైన ప్రజలు ఒక నిర్ణయానికి రావటానికి దోహదపడేది వార్తలే. ఏదైనా జాతీయ చర్చల్లో అర్థవంతంగా పాలుపంచుకోవటానికి కూడ వార్తలు అవసరం. ఆయా వార్తల స్వభావం, నిడివిని బట్టి సాధారణ పౌరుడు ప్రతిస్పందిస్తాడు.



వాణిజ్య ప్రకటనల వెల్లువలో వార్తలకు కేటాయిస్తున్న స్థలం కుంచించుకుపోతోంది, వార్తా పత్రిక యజమాని సంతాప ప్రకటనలు, వార్తా పత్రికలే నిర్వహించే అవార్డుల తాలూకు వార్తలను ప్రశ్నించే వేదిక ఏదీ పాఠకులకు లేదు. ఫిల్మ్‌ఫేర్ అవార్డులు లేదా బి.డి. గోయెంకా అవార్డులను ఈ సందర్భంగా పేర్కొనవచ్చు.

పత్రికల ప్రవర్తనా నియమావళులు చాలా ఉన్నాయి. అవి మీడియా కార్యాలయాలలో మూలుగుతున్నాయి. ఆల్ ఇండియా న్యూస్ పేపర్స్ ఎడిటర్స్ కాన్ఫరెన్స్, ఎడిటర్లకోసం ప్రవర్తనా నియమావళిని రూపొందించింది. ఎమర్జెన్సీ కాలంలో 17 మంది ఎడిటర్లు ఇదే తరహా ప్రవర్తనా నియమావళిని రూపొందించారు. నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్, ఆల్ ఇండియా స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్లు కూడా ఇదే తరహా ప్రవర్తనా నియమావళులను రూపొందించాయి. అయితే బాధ్యతాయుతులైన వారికి ప్రవర్తనా నియమావళి అవసరం లేదని పేర్కొంటూ ఎడిటర్స్ గిల్డ్ ప్రవర్తనా నియమావళిని వ్యతిరేకించింది.

హిందుస్థాన్ టైమ్స్‌కు చెందిన వీర్ సంఘ్వి ప్రవర్తనా నియమావళికి సంబంధించి నాలుగు అంశాలను గుర్తించారు. అవి: పరువునష్టం – వ్యక్తిగత గోప్యత; బహుమతులు – మర్యాదలు; ప్రయోజనాల సంఘర్షణ; యజమాని పాత్ర.

ఆల్ ఇండియా న్యూస్ పేపర్స్ ఎడిటర్స్ కాన్ఫరెన్స్ రూపొందించిన ప్రవర్తనా నియమావళి ఎంతో ఆదర్శవంతంగా ఉంది. కానీ ఆచరణకే నోచుకోలేదు. ఆ నియమావళి ఇలా పేర్కొంటోంది.

1. వార్తా కథనం ప్రజా ప్రయోజనాలతో ముడిపడి ఉండాలి.
2. వార్తా కథనం వ్యక్తిగత గోప్యతలకు విఘాతం కల్గించకూడదు.
3. వార్తా కథనం దేశ భద్రతకు విఘాతం కల్గించకూడదు.
4. వార్తా కథనం, మత వైషమ్యాలను, హింసాకాండను ప్రేరేపించకూడదు.

చాలా మంది పత్రికా రచయితలకు ఈ ప్రవర్తనా నియమావళి ఉన్న విషయం కూడా తెలియదు. ఈ నియమావళి అమలును పర్యవేక్షించే బాధ్యతను ఏ సంస్థా చేపట్టలేదు. అయితే స్వచ్ఛంద మార్గదర్శనం కోసం ఒంబుడ్స్‌మన్ ఏర్పాటుకు వార్తా పత్రికలు అంగీకరించాయి. అమెరికా వార్తాపత్రికలలో 40 మంది ఒంబుడ్స్‌మెన్ ఉన్నారు. బ్రిటన్, పశ్చిమ జర్మనీ, కెనడా, జపాన్‌లలో కూడా ఒంబుడ్స్‌మెన్ ఉన్నారు. భారతదేశంలో ఒక్క టైమ్స్ ఆఫ్ ఇండియాలో మాత్రమే ఒంబుడ్స్‌మన్ ఉన్నారు. అయితే మీడియా జవాబుదారీతనంతో వ్యవహరించాలన్న ప్రజల డిమాండ్‌కు ఒంబుడ్స్‌మన్ జవాబు కాదు.

ఒంబుడ్స్‌మన్ కంటే కూడా మెరుగైనవి ప్రెస్ కౌన్సిళ్లు, ఒంబుడ్స్‌మన్ మాదిరే ఈ ప్రెస్ కౌన్సిళ్లు కూడా మొదట్లో స్వీడన్‌లో మొదలయ్యాయి. చాలావరకు ప్రజాస్వామ్య దేశాల్లో ప్రెస్ కౌన్సిళ్ల పని చేస్తున్నాయి. అమెరికాలోని నేషనల్ న్యూస్

కౌన్సిల్ 11 ఏళ్లపాటు (1973–1984) మాత్రమే పనిచేసింది. ప్రపంచవ్యాప్తంగా 50 ప్రెస్ కౌన్సిళ్లు ఉన్నాయి.

భారత్‌లో ప్రస్తుతం మూడో ప్రెస్ కౌన్సిల్ పనిచేస్తోంది. మొదటి ప్రెస్ కౌన్సిల్ 1966లో, రెండో ప్రెస్ కౌన్సిల్ 1970లో మూడో ప్రెస్ కౌన్సిల్ 1978లో ఏర్పాటయ్యాయి. ఎమర్జెన్సీ కాలంలో రెండో ప్రెస్ కౌన్సిల్‌ను రద్దు చేశారు.

జాతీయ సమగ్రతా మండలి కూడా భారతీయ పత్రికలకు కొన్ని మార్గదర్శక సూత్రాలు రూపొందించింది.

1. పత్రికలు, జాతీయ సమైక్యతా, సమగ్రతలు, సంఘీభావం, పౌరులందరూ సమానమేనన్న భావనలను పెంచి పోషించాలి.
2. కులం, మతం, ప్రాంతం, భాష మొదలైన భావనలు జాతీయ ప్రయోజనాలకు విఘాతం కల్గించకుండా చూడాలి.
3. దేశ విచ్ఛిన్నానికి పాల్పడే వ్యక్తులు, పార్టీ, గ్రూప్‌లను ఖండించాలి,
4. వివాదాల పరిష్కారానికి హింసాయత మార్గాన్ని ప్రేరేపించే వారిని నిరసించాలి.
5. ధ్రువపడని వార్తలను ప్రచురించరాదు.
6. వాస్తవం కాని విషయాలను నిరసించాలి.
7. దేశ ప్రగతికి, సమైక్యతకు దోహదపడే సమాచారాన్ని ప్రముఖంగా ప్రచురించాలి.

వాస్తవాలను నిర్ధారించుకోకుండా ఒక వార్తను ప్రచురించినందుకు సండే అబ్జర్వర్ పత్రికను జాతీయ సమగ్రతామండలి మందలించింది. అలాగే ఎన్.ఆర్.ఐ. పారిశ్రామికవేత్త చేసిన ఫిర్యాదుకు సంబంధించి వాస్తవాలను తొక్కిపెట్టినందుకు టైమ్స్ ఆఫ్ ఇండియాను మండలి దుయ్యబట్టింది. పొరబాట్లను సరిదిద్దుకునే విషయంలో ఇప్పుడు పరిస్థితి కొంతమేరకు మెరుగుపడింది. పొరబాట్లకు సంబంధించి పాఠకుల లేఖలను ప్రచురిస్తున్నారు. అయితే ప్రధాన విషయాలపై 'రాజు ఎన్నడూ తప్పు చేయడు' అనే ధోరణినే సంపాదకులు ప్రదర్శిస్తున్నారు.

పరిశోధనాత్మక జర్నలిజంతో చాలామంది వ్యక్తిగత ప్రతిష్టలకు భంగం వాటిల్లింది. ఉద్యమకారులైన ఎడిటర్ల రంగప్రవేశంతో ఈ జాడ్యం పేరున్న మ్యాగజీన్లు, వార్తా పత్రికలకూ సోకింది. ప్రజాజీవనంలో ఉన్న వారికి వ్యక్తిగత జీవితం లేదనే వాదన వినిపిస్తోంది. కొత్త టెక్నాలజీ ఫలితంగా కీహోల్ జర్నలిజానికి అవరోధాలు తొలగిపోయాయి. అమెరికాలో కెనడీ కుటుంబం, బ్రిటన్‌లో రాజు కుటుంబం నిరంతరం మీడియా జోక్యానికి లోనవుతున్నాయి. సర్క్యులేషన్ల వెంపర్లాటతో మనదేశంలో కూడా పత్రికలు ఈ ధోరణులను అనుసరిస్తున్నాయి.

మనదేశంలో వార్తాపత్రికలు, మ్యాగజీన్లు పారిశ్రామిక వేత్తల చేతుల్లో ఉన్నాయి. ఆయా పత్రికల నిర్వహణకు సంబంధించిన అన్ని అంశాల్లో యజమానుల జోక్యం పెరిగిపోయి, ఎడిటర్ అనే జాతి అంతరించిపోతోంది. ఇది ఓ అనివార్య పరిణామం. వార్తాపత్రిక కూడ ఒక పారిశ్రామిక ఉత్పత్తి అయింది. పత్రికలు అందించే విషయం కంటే మార్కెటింగ్ నైపుణ్యాలు విక్రయాలను పెంచటానికి దోహదపడుతున్నాయి. ఎక్కువ సర్క్యులేషన్ ఉన్న పత్రికలకు ఎక్కువ ఎడ్వర్‌టైజ్‌మెంట్లు వస్తాయి. వార్తా పత్రికల మధ్య పోటీ వాటి ధరల తగ్గుదలకు కూడా బాట వేసింది. ఇప్పుడు సామాన్య పాఠకుడు ఒకే పత్రిక ధరతో రెండు పత్రికలను కొనగలుగుతున్నాడు. అయితే ఈ ధరల తగ్గుదల అనేది తాత్కాలికమే. కానీ దీని కారణంగా చిన్న వార్తా పత్రికలు మనుగడ కోల్పోతాయి.

**సమర్థులకు ఇప్పటికీ అవకాశాలు**

యాజమాన్య ప్రయోజనాలకు విఘాతం కల్గించనంత వరకూ జర్నలిస్టులకు పత్రికలు స్వేచ్ఛనిస్తున్నాయి.

ఈరోజుల్లో అత్యుత్తమ ఉత్పత్తిని తేగల సమర్థులైన జర్నలిస్టులకోసం యాజమాన్యాలు వెంపర్లాడుతున్నాయి. సామాజిక సమస్యలపట్ల జర్నలిస్టుల నిబద్ధత ఏమిటి, వారి మౌలిక విలువలేమిటి అనే విషయాలను కూడా పత్రికా యాజమాన్యాలు పట్టించుకోవడం లేదు. ఈ తరహా జర్నలిస్టులు తమకు మంచి జీత భత్యాలు ఇచ్చే యజమానికి మాత్రమే జవాబుదారీగా ఉంటున్నారు తప్పించి, దేశానికో, సమాజానికో జవాబుదారీ వహించడం లేదు. ఒకప్పుడు పత్రికల పాలసీ నచ్చకపోతే ఆ కార్యాలయాలలోకి అడుగుపెట్టటానికి ఎడిటర్లు సుముఖంగా ఉండే వారు కాదు. ఇప్పుడు రోజులు మారిపోయాయి. ఇప్పుడు ఎన్ని సౌకర్యాలు కల్పిస్తారు, ఎంత జీతం ఇస్తారు అన్నదాని ఆధారంగా ఎడిటర్ల రంగ ప్రవేశం, నిష్క్రమణలు ముడిపడి ఉన్నాయి. స్వాతంత్ర్య కాలంనాటి ఉద్యమ స్ఫూర్తి ఈ రోజుల్లో ఉండాలనటం సరికాదు. చాలా పారిశ్రామిక సంస్థలకు వార్తాపత్రిక అనేది తమ వ్యాపార ప్రయోజనాలకు దోహదపడే ఆయుధం. ఈ కారణంగానే అత్యాధునిక అచ్చు యంత్రాలపై ఎంత పెట్టుబడులకైనా వెనుకాడటం లేదు. వార్తా పత్రికలు కట్టుకథలపై, అసత్య సమాచారంపై, పక్షపాత వార్తలతో మనుగడ సాగించే పరిస్థితుల్లో సామాజిక బాధ్యతకు స్థానమే లేదు.

ఈ ప్రతికూల అంశాలు ఎన్ని ఉన్నప్పటికీ ప్రపంచ విశేషాలను ప్రజల ముంగిళ్లలోకి చేరవేస్తున్న శక్తిమంతమైన సాధనాలు పత్రికలు, రేడియో, టి.వీ.లే. మరో ప్రత్యామ్నాయం లేని పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలా మీడియాను కూడా అనివార్యంగా భరించక తప్పదు. తాను వెచ్చించే సొమ్ముకు దీటుగా నలుదిశలా జరిగే విశేషాలను సత్యానికి కట్టుబడి అందిస్తే పాఠకుడు ఆనందిస్తాడు. గొప్ప విశ్లే

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=599**